గోలకొండ పత్రిక
హైదరాబాదు (దక్కన్)

చందాధరలు:
సంవత్సరమునకు రు. 25-0-0
[illegible] 13-0-0
[illegible] మాసాలకు 6-12-0

సంపుటము 11
సంచిక 84
పేజీలు 4
విడిపత్రిక 0-1-0

హైదరాబాద్ 31 - 3 - 1957 ఆదివారం

తెలంగాణ జాతీయ దినపత్రిక

Estd 1925 Reg 45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

కుష్ఠు & బొల్లి

సకల సవామేహ, చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స మా అత్యద్భుత కుష్ఠరోగ నివారిణి. ధనికులకు, పేదలకు ముష్టి తరగతి వారికి అందుబాటులో వుండేటట్లు తయారు చేయబడినవి.

రెడ్డి అండ్ కో.,
(రిజిస్టర్డు) స్థాపితం: 1920.
బ్రాంచి ఆఫీసు:- 3550, కింగ్స్‌వే సికింద్రాబాదు.
H.O. గోపాలపురం, (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

'కాంగ్రెసువాదులు సిరిసంపదలతో అలవర్చుకోవాలి' - నెహ్రూ

నేటి సజీవితం కాంగ్రెసుసిద్ధాంతాలు, సాంప్రదాయాలకు విరుద్ధం

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 30

[illegible] సిద్ధాంతాలు, సాంప్రదాయాలకూ విరుద్ధ[illegible] విలాస" జీవితాన్ని వర్జించి మంత్రులతో [illegible] కాంగ్రెసువాదు లందరూ నిరాడంబర జీవితాన్ని గడుపుతూ అన్ని విధాల దర్పాన్నీ త్యజించాలని ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

సంస్థాగత విషయాల చర్చ సందర్భంగా చాల మంది సభ్యులు విలాస జీవితాన్ని గడుపుతూ ఎన్నికలకు పెద్దమొత్తాలను ఖర్చు చేసిన మంత్రులు తదితర కాంగ్రెసువాదులన్ని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో కొందరు కాంగ్రెసువాదులు అనేక జీపు కార్లను ఉపయోగిస్తూ పెద్దమొత్తం డబ్బును ఖర్చు చేస్తుండగా మరికొందరు తమ నియో[illegible] [illegible] వ్యక్తిపడడానికి [illegible] సంబంధించి [illegible] కొనలేం స్థితిలో [illegible] సమయమై ఒక[illegible] అభ్యర్థికి కాంత[illegible] ప్రయత్నం[illegible] నూదించారు. [illegible] ఖర్చు కాకుం[illegible] ఎన్నికల కార్యాలకు [illegible] నమకూర్చాలని [illegible]ంచాడు.

[illegible] అడంబ[illegible] ప్రచారం జరిపా[illegible] 1957 మందు జరగకుండా [illegible] కోరు నూదించారు.

[illegible] నియోజక వర్గాలు

ద్విసభ్య నియోజక వర్గాలలో ఓటింగ్ పద్ధతి చాల మంది ఓటర్లకు తెలియదు గనుక వాటిని కొనసాగించ రాదని చాలమంది సభ్యులన్నారు.

[illegible] ద్విసభ్య నియోజకవర్గాలలో ఓటర్లు కులతత్వ ప్రభావానికి ఎక్కువగా లోబడినారు. హరిజన ఓటర్లు చాలమంది రెండు ఓట్లనూ రిజర్వుడు అభ్యర్థులకే వేశారు. అనలుద్విసభ్య నియోజకవర్గాల పద్ధతియే ప్రశస్తమని వారు పేర్కొన్నారు.

ద్విసభ్య నియోజకవర్గాల్ని రద్దు చేయాలని సూచనను ఎన్నికల కమీషన్‌కు తెలుపగలమని ప్రధాని నెహ్రూ అన్నారు.

శ్రీ ఎన్. కె. పాటిల్, భీమోజీ గాంధీ తదితర సభ్యులు ప్రభుత్వ విధానాలు అమలు జరగే దశలో పరిశీలనా యంత్రాంగంలోని క్రింది దశలకు లేదని కారణంగా కాంగ్రెసు సంస్థలు దీలుపడిందన్నారు. పటేల్ వల్లాభ్ భాయ్ మున్నగు గ్రామోద్యోగులు ప్రభుత్వ విధానాలను గ్రామస్థాయికి అమలు జరుపవలసి ఉన్నదనీ, కాని వారలా చేయడం లేదనీ వారు పేర్కొన్నారు. వారు తమ బాధ్యతల్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారనే అంశం శాల ముఖ్యమైనది. వారు అవినీతి పరులు, నిజాయితీలేనివారూ అయితే మొత్తం ప్రభుత్వయంత్రాంగంపైన కూడ- అవినీతితో కూడినదని పేరు రావడమే సంభవించుతుంది.

[illegible] సమాధానం

సభ్యులు ప్రస్తావించిన అనేక అంశాలకు ప్రధానమంత్రి సమాధానం చెప్పారు. వారి సూచనలన్నీ ఎన్నికల కమీషన్‌కు పంపించబడుతున్నారు. అనుభవం వలననే మనం అనేక విషయాల్ని నేర్చుకొంటామనీ, వచ్చే ఎన్నికలనాటికి ఎన్నికల పద్ధతిని మార్చడం ద్వారా అనేక యిబ్బందుల్ని అధిగమించగలమనీ ఆయనన్నారు-

మంత్రులకు రక్షణ విర్పాట్లు స్వల్పంగా ఉండాలనే సభ్యుల సూచనను ఆయన ఆమోదించాడు- కాంగ్రెసు వాదులు ఎన్నికలలోనూ యితరత్రానూ చాల దర్పాన్ని కనబర్చడం, అధిక ఖర్చు చేయడం కూడదని ఆయనన్నారు- కాంగ్రెస్ సంస్థలో ఈ విధమైన ఆడంబరాలు సాధ్యమైనంతగా తగ్గించ బడాలన్నారు- విలాస జీవితం అనవసరం-

ప్రజలు సామాన్యంగా మన విదేశాంగ విధానాన్ని, పంచవర్ష ప్రణాళికల్ని ఆమోదించినా రాష్ట్రాల విధానాలలోనే కొంత అసంతృప్తి కనిపిస్తున్నదని ఆయనన్నారు. కొన్ని రాష్ట్రాలలో ప్రజల ప్రభుత్వ విధానాల్ని ఆమోదించకపోగా, మరికొన్ని రాష్ట్రాలలో ఆ విధానాలు అమలు జరుపనందే విధానంపై అసంతృప్తి కలిగి ఉన్నారు.

కాంగ్రెసు సంస్థకూ, పరిపాలనా యంత్రాంగానికీ ఆరోగ్య సుహృద్భావ వాతావరణం ఉండవలసిన అవసరాన్ని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. అలా జరిగితే ప్రభుత్వ విధానాలు సక్రమంగా, సంతృప్తికరంగా అమలు జరగగలవని ఆయనన్నారు.

కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజక్టులు జాతీయ విధాన పథకాలకు చాల మొత్తం వర్తమానమవుతున్నదని కొందరు సభ్యులు చెప్పిన అంశాలలో కానవచ్చే భయంచెందాలనవి విధానాలన్నిటికీ ఈ ప్రాజక్టులు గ్రామీణ భారతావనిలో విప్లవాన్ని తెచ్చినవి.

అందువలన క్రింది స్థాయిలో ప్రభుత్వ ప్రణాళికలు, విధానాలూ పరస్పర సంతరంగా, తొందరగా అమలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి.

మహారాష్ట్ర మున్నగుచోట్ల కాంగ్రెసుకు వ్యతిరేకంగా కొందరు అభ్యర్థులు సాగించిన అవాంఛనీయమైన ప్రచారాన్ని కొందరు పార్టీవ్యక్తి తీసుకొని వచ్చారు పోలీసు కాల్పుల సందర్భంలో మరణించిన వారి మృతదేహాలుగల పోస్టర్లు పంపిణీ చేయబడినవి. ఎన్నికల కమీషన్ యిక ముందు అట్టి ప్రచారం జరగకుండా చేయాలి.

ప్రధాని నెహ్రూతోనే సుమారు 20 మంది నేటి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం ఎన్నికలలో ఓటర్లు, అభ్యర్థులు ఎదుర్కొన్న అనేక యిబ్బందుల్ని పరిశీలించి కేరళ, ఒరిస్సా, మహారాష్ట్రలో కాంగ్రెసు పరాజయాలకు దారితీసిన కారణాలను సమీక్షించినది. కాంగ్రెసు పలుకుబడిని కోల్పోతున్న ప్రాంతాలలో తిరిగి ప్రజా విశ్వాసాన్ని పొందడానికి తగు చర్యలు గైకొనాలని సూచించబడింది.

నెహ్రూ సమాధానం

[illegible] 1957 [illegible] జరగకుండా [illegible] సూచించాడు.

ద్విసభ్య నియోజక వర్గాలు

[illegible] నియోజక వర్గాలలో ఓటర్లు కులతత్వ ప్రభావానికి ఎక్కువగా లోబడినారు. హరిజన ఓటర్లు చాలమంది రెండు ఓట్లనూ రిజర్వుడు అభ్యర్థులకే వేశారు. అనలుద్విసభ్య నియోజకవర్గాల పద్ధతియే ప్రశస్తమని వారు పేర్కొన్నారు.

[illegible] నియోజకవర్గాల్ని రద్దు చేయాలని సూచనను ఎన్నికల కమీషన్‌కు తెలుపగలమని ప్రధాని నెహ్రూ అన్నారు.

శ్రీ ఎన్. కె. పాటిల్, భీమోజీ గాంధీ తదితర సభ్యులు ప్రభుత్వ విధానాలు అమలు జరగే దశలో పరిశీలనా యంత్రాంగంలోని క్రింది దశలకు లేదని కారణంగా కాంగ్రెసు సంస్థలు దీలుపడిందన్నారు. పటేల్ వల్లాభ్ భాయ్ మున్నగు గ్రామోద్యోగులు ప్రభుత్వ విధానాలను గ్రామస్థాయికి అమలు జరుపవలసి ఉన్నదనీ, కాని వారలా చేయడం లేదనీ వారు పేర్కొన్నారు. వారు తమ బాధ్యతల్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారనే అంశం శాల ముఖ్యమైనది. వారు అవినీతి పరులు, నిజాయితీలేనివారూ అయితే మొత్తం ప్రభుత్వయంత్రాంగంపైన కూడ- అవినీతితో కూడినదని పేరు రావడమే సంభవించుతుంది.

ACCURATE
DISPENSING
at
GANESH
MEDICAL HALL
Sultan Bazar-Hyderabad
(PHONE: 5440)

విఫల ప్రేమికుని హత్యాకాండ

బొంబాయి, మార్చి 30

తన ప్రేమను నిరాకరించిన స్త్రీని ఒక యువకుడు కాల్చి చంపి తానూ ఆత్మహత్య చేసుకొన్నాడు.

ఆయువకుని పేరు శాల్ నవర్యంది గంధియా. అతడు ఒక ఆటోమోటివ్ సంస్థలో పనిచేస్తూ భార్య, పైల్వుగల పిల్లలతో కార్డారోడ్‌లోని బింగ్లీ మెన్షన్‌లో ఉంటున్నాడు. అమ్మాయి పేరు క్రికేసోరాబ్జీ (35) ఆమెకు భర్త విడాకు లిచ్చాడు. ఆమెను గంధియా ప్రేమించాడు. కాని సోరాబ్జీ అతని ప్రేమను నిరాకరిస్తూ ఉండేది.

గురువారం సాయింత్రం 7 గంటలకు మహాలక్ష్మి బీచ్‌లో ఆమె తన కారులో ఉండగా అతడు తన కారులో అక్కడికి వెళ్ళాడు. కాని ఆమె అతనిని నిరాకరించి పోలీసులకు చెబుతానని బెదిరించినది. వెంటనే అతడు జేబులోంచి పిస్టల్ తీసి ఆమెను కాల్చివేసి తరువాత తానూ కాల్చుకొని మరణించాడు.

ప్రభుత్వ యంత్రాంగాన్ని సంస్కరించాలి

కాంగ్రెసులోని పరిపాలనా, సంస్థాగత విభాగాలమధ్య సుహృద్భావం అవసరమని ఢేబర్, పంత్‌ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 30

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్, కేంద్ర హోంమంత్రి పండిత్ గోవింద్ వల్లభ్ పంత్ నేడిక్కడ ప్రారంభమైన ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షు, కార్యదర్శుల సమావేశంలో [illegible] గిస్తూ క్రింది స్థాయిలో ప్రభుత్వ యంత్రం [illegible] డం, కాంగ్రెసులోని పరిపాలనా, సంస్థాగత విభాగాల మధ్య ఎక్కువ సుహృద్భావ వాతావరణాన్ని కల్గించడం [illegible] అవసరమన్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీయు- ఎన్- ఢేబర్ రాష్ట్రాల పునర్నిర్మాణం, ఎన్నికల ఉద్యమ సందర్భంగా గత కొన్ని మాసాలలో కాంగ్రెసు అనేక యిబ్బందుల్ని ఎదుర్కోవలసి వచ్చిందన్నారు. ఇప్పుడు తమ అయా ప్రదేశాలకు కారణాల్ని పరిశీలించాలి- కొన్నిచోట్ల పరిస్థితి క్షీణించి దుష్ప్రచారం కాంగ్రెసు ఓటమికి కారణమైనదనీ అలాగించడానికి తమ లోపాల్ని సవరించుకోవాలని ఆయన అన్నారు.

అంతర్గతంగా పార్టీలో తలెత్తిన కక్షిపక్షాలు లేవనీ, పరిపాలనా యంత్రాంగముపై విమర్శల్ని కూడ ఆయన ప్రస్తావించారు- అయితే రేపు వివరణాత్మకంగా ఈ అంశంపై చర్చ జరుగుతుంది.

పంత్ ప్రసంగం

శ్రీ పంత్ ప్రసంగిస్తూ కులస్వార్థీయ, భాషాతత్వాలు ప్రజలిన పరిదేశాలలో తప్ప ఓటర్లు బాగానే వ్యవహరించారన్నారు- క్రింది స్థాయిలో పరిపాలనా యంత్రాంగాన్ని సంస్కరించాలన్నారు- కాంగ్రెసు సంస్థనుబలపరచాలని ఆయనన్నారు-

లాల్ బహాదుర్ శాస్త్రి ప్రసంగం

కాంగ్రెసు ఎన్నికల అధినేత శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి వివిధ రాష్ట్రాలలో ఎన్నికల ఫలితాల్ని సమీక్షిస్తూ క్రమశిక్షణ ఆవశ్యకతను పేర్కొన్నారు. ప్రజలతోనున్న హితసంబంధాల్ని కలిగిఉండాలన్నారు-

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎన్- నరోత్తమరెడ్డి, అస్సాం, ఆంధ్ర, మీరూరు, బొంబాయి పి.సి.సి. ల అధ్యక్షులు నేటి సమావేశంలో ప్రసంగిస్తూ తమ తమ రాష్ట్రాలలోని పార్టీ పరిస్థితిని వివరించారు- మిగిలిన పి-సి-సి-అధ్యక్షులు రేపు ప్రసంగిస్తారు. ప్రధాని నెహ్రూ కూడ రేపు ఈ సమావేశంలో ప్రసంగిస్తారు. శ్రీమతి ఇందిరాగాంధి జనరల్ సెక్రటరీగా మున్నగు వర్కింగ్ కమిటీ సభ్యులు కూడ సమావేశంలో పాల్గొన్నారు.

సూయజ్‌కాలువద్వారా నౌకల రాక పోకలు

ఏప్రిల్ మధ్యనుండి అన్ని రాజ్యాల అనుమతిస్తూ ఈజిప్టు ప్రకటన

వాషింగ్టన్, మార్చి 30

ఏప్రిల్ నెల మధ్య భాగం నుండి సూయజ్ కాలువద్వారా ప్రపంచపు అన్ని రాజ్యాల నౌకలు రాకపోకల సాగింపవచ్చునని ఈజిప్టు ప్రభుత్వం విడుదలచేసిన మెమోరాండం తెలుపుచున్నది.

ప్రపంచ శాంతి అభివృద్ధులకు దోహదకరంగా సూయజ్ కాలువ ఏప్రిల్ మధ్యలో అన్ని దేశాలనౌకల రాకపోకలకు తెరువబడగలదని ప్రకటించుటకు ఈజిప్షియన్ ప్రభుత్వం సంతసిస్తున్నదని ఈ కాలువ తెరువబడడానికి మిత్రరాజ్యాలు ముఖ్యముగా సంయుక్త రాజ్యసమితి చేసిన కృషిని ప్రశంసిస్తున్నదని ఆ మెమోరాండంలో తెలుపబడింది- సంయుక్త రాజ్యసమితి కృషివలననే ఈ కాలువ కొద్ది కాలంలో తిరిగి తెరువబడుటకు వీలవుతున్నదని ఇందు పేర్కొనబడింది- ఈజిప్టు ప్రభుత్వం 1888 కాన్‌స్టాంటినోపుల్ ఒప్పందాన్ని మన్నించగలదనీ, దానికనుగుణంగా కాలువలో శత్రువందపు అన్ని రాజ్యముల నౌకల రాక పోకలకు అనుమతించగలదనీ, ఈసందర్భంలో ఏమైన సమస్యలు వివాదాలు ఉత్పన్నమైనట్లయితే వీటిని అమలు పర్చడంలో కొంత దుబారా ఖర్చు జరిగిఉండవచ్చు.

రైస్యు, ఫ్యాక్టరీలనుండి అస్పృశ్యత తొలగించబడిందనీ, ప్రజల నిత్యజీవితంలోని యిబ్బందుల్ని తొలగించడానికి గాను కాంగ్రెసు వాదులు ప్రయత్నించాలనీ ఆయనన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకూ, మంత్రులకూ సత్య సంబంధాల్ని పెంపొందించడానికి తమదర్యాప్తిని పరిశీలించవలసిందిగా ఆ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్‌ను ప్రధాని నెహ్రూ కోరారు.

ప్రశాంతంగా పోలింగు

ఎన్నికల కమీషనరు సంతృప్తి

హైదరాబాద్, మార్చి 30

న్యూఢిల్లీ ప్రధాన యెన్నికల సమీక్షనరు హైదరాబాదు ప్రధాన ఎక్జిక్యూటివ్ ఆఫీసరుకి పుత్తరంవ్రాస్తూ యీ రాష్ట్రంలో సాధారణ యెన్నికలలో పోలింగు జరిగేవిధానం పట్ల సంతృప్తిని వెల్లడించారు. ఇక్కడ కక్కడ యేవో కొన్ని పొరపాట్లు మన్నగునవి జరిగినా మొత్తం మీద ప్రశాంతపరిస్థితులలో పోలింగు నిర్వహింపబడినందుకు కానుకృతజ్ఞుడనని ఆయన తెలియజేశారు.

'జరిగిన పొరపాట్లు మన్నగునవి దర్యాప్తు చేయబడి వాటికితగిన ప్రతిక్రియ చేయబడుతుంది. మరి మూడు మూడు వచ్చే యెన్నికలలో అవి మళ్లీ సంభవించకుండా మనం ప్రయత్నిస్తాము. స్వల్పమైన యీలోపాల వల్ల యింత చక్కగా చేసిన యీపని గౌరవం తగ్గదు.'

నయాపైసలలో బస్సు టిక్కట్లు

హైదరాబాద్, మార్చి 30

1-4-1957 నుండి నయాపైసా నాణెములు ప్రవేశ పెట్టబడుతున్నాయి- కనుక, ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా బస్సులలో ప్రయాణం చేసేవారు పావలాకంటే తక్కువ నాణెముల సందర్భంలో టిక్కెట్టు డబ్బులను యేదో ఒక రకం నాణెములలో మాత్రమే లేక నయాపైసాలలో చెల్లించాలి-

మైసూరు కొత్త నాయకుని ఎన్నిక

ఏకగ్రీవంగా జరగగలదని హనుమంతయ్య ఆశాభావం

బెంగుళూరు, మార్చి 30

మైసూరు శాసనసభ కాంగ్రెసు సభ్యులు తమ నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకోగలరనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య వెలిబుచ్చారు.

అంతర్గత వివాదాల వలనకాలోని ప్రతివారూ గతంలో నోటికి నందున యిపుడు గ్రూపు రాజకీయాలను వర్జించడానికిగాను వారు అలా చేయగలరని ఆయనన్నారు-

భారత దేశ కొత్త తపాలా బిళ్ళ

1 నయాపైసా విలువగల తపాలా బిళ్ళ ఫొటోలో చూపబడింది- ఇదే విధంగా అన్ని తపాలా బిళ్ళలపైనా భారతదేశపటం ఉంటుంది- మొత్తం 11 రకాల తపాలా బిళ్ళ లుంటాయి-

నేడే పార్లమెంటరీ బోర్డు సమావేశం

అనేకముఖ్యసమస్యల పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 30

కాంగ్రెసు [illegible] పార్లమెంటరీ బోర్డు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు తమ అభ్యర్థుల్ని నిర్ణయించడానికై రేపు సాయింత్రం యిక్కడ సమావేశ మౌతున్నది.

అంతిమ నిర్ణయం గైకొనబడితే రేపే పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల పేర్లు ప్రకటింపబడును. ఏప్రిల్ 6వ తేదీలోగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎన్నికకు నామినేషన్లను దాఖలు చేయవలసి ఉంది.

ఇతర రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల్ని నిలబడనీ డా॥ రాజేంద్ర ప్రసాద్, డా॥ రాధాకృష్ణన్‌లు తిరిగి కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయించబడవచ్చునని తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాలలో మంత్రివర్గాల విస్తరణ, రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పార్టీల కొత్త నాయకులఎన్నిక మున్నగు అంశాల్ని కూడ బోర్డు పరిశీలిస్తుంది. కొత్త నాయకుల పేర్లను నిర్ణయించి వాటిని ఎన్నికల్ని పర్యవేక్షించే ముగ్గురు ప్రధాన కార్యదర్శుల ద్వారా రాష్ట్ర కాంగ్రెసు శాసన సభ్యులకు బోర్డు తెలియజేస్తుంది.

పార్టీ నాయకుల ఎన్నికవిషయమై పార్లమెంటరీబోర్డు ఎట్టి ఉత్తర్వునూ చేయకున్నా, వివాదాలు లేకుండా ఏకగ్రీవంగా నాయకుని ఎన్నిక జరగాలని బోర్డు కోరుచున్నది- అస్సాం మరికొకటి రెండు రాష్ట్రాలలో మినహా కొత్త నాయకుల ఎన్నిక ఏకగ్రీవంగా జరగగలదని తెలుస్తున్నది-

కొత్త మంత్రివర్గాల సంఖ్యాబలం గురించికూడ బోర్డు ఒక విధానాన్ని నిర్ణయిస్తుంది. పెద్దసైజుమంత్రివర్గాలు కూడవని చెప్పబడుతుందట- కొత్త నాయకులుగా ఎన్నికైన తమ వారి తమ రాష్ట్రాల నాయకులూ తమతమ రాష్ట్రాలలో మంత్రి వర్గం నిర్మాణంపై సలహానుకోరడానికి ఢిల్లీకివస్తారు-

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం

కొనసాగాలని శ్రీ రమణయ్య నాయుడు ప్రకటన

హైదరాబాద్, మార్చి 30

శ్రీ కె. వి. రమణయ్య నాయుడు ఎం-ఎల్-ఏ- (బందరు) ఒక ప్రకటనలో శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం కొనసాగాలని అన్నారు-

గత అక్టోబర్‌లో శ్రీ రమణయ్య నాయుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని బలపర్చి ఉన్నారు- గతసారి శ్రీ గోపాలరెడ్డిని బలపర్చిన మరో అనుచరుడు కాంగ్రెసు శాసనసభ్యులిప్పుడు శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారు-

హైద్రాబాద్ కార్పొరేషన్ బడ్జెట్‌లో రు. 734 మిగులు

ఖర్చు రు. 89.14 లక్షలు కాగా, ఆదాయం రు. 89.15 లక్షలని అంచనా

అదనపు గ్రాంట్లకై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయ సంకల్పం

హైదరాబాద్, మార్చి 30

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేటి సాయింత్రము మేయర్ శ్రీ బి. కిషన్‌లాల్ అధ్యక్షతలో సమావేశమై 1957-58 సంవత్సరపు మున్సిపల్ బడ్జెటును ఆమోదించినది. ఖర్చు రు. 89.14 లక్షలు, ఆదాయం రు. 89.15 లక్షలు అని అంచనా వేయబడింది. అనగా రు. 734 మిగులు [illegible]

గత సంవత్సరంలో ఆదాయం రు. 79.81 లక్షలు [illegible] రు. 10.61 లక్షలు పెరిగింది.

మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం పెరిగినందున ఈసంవత్సరం అదనపు ఖర్చు అవుతుంది- ఇంతకుముందు కార్పొరేషన్ అధీనంలో 30 చదరపు మైళ్ళ భూభాగమే ఉండగా యిప్పుడది 80.4 చదరపు మైళ్ళకు పెరిగింది- అదనపు [illegible] మరింత ఆదాయాన్ని [illegible] మురికి పేటల నిర్మూలన, ఆరోగ్య, డ్రైయినేజి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు మున్నగు సౌకర్యాల్ని ఆ ప్రాంతాలలో కల్గించడానికి ఆ మొత్తం సరిపోదు.

బడ్జెటులో కొత్తపన్నులేవీ ప్రతిపాదించబడలేదు- ప్రస్తుత పన్నులు పెంచబడవు. కాని నగర జనాభా, ఇండ్ల నిర్మాణం [illegible] పెరిగిన ఫలితంగా పన్నుల ద్వారా మరో లక్ష రూపాయిల ఆదాయం లభించగలదని అందనా వేయబడింది.

మునిసిపల్ కుష్ఠు గృహంలోని 50 బెడ్లకు మరో 25 బెడ్లు చేర్చబడుతాయి. దానికి కుష్ఠుల నిర్మూలన పథకం మున్నగు వాటికి మరో 1 లక్ష ఖర్చౌతుంది.

చార్మినార్ చుట్టూ పరిశుభ్రంగా ఉంచబడాలనీ, మరికొన్ని సౌకర్యాల్ని ప్రజలకుకల్గించాలనీ కార్పొరేటర్లు కోరారు.

మూసానదిలో వరదల నష్టాన్ను తొలగించాలని ఒక సభ్యుడు చేసిన సూచన మందిదేగాని ఆర్థిక పరిస్థితి కారణంగా కార్పొరేషన్ అలా చేయలేదని కమీషనర్ శ్రీ ఎన్. దుర్గయ్య అన్నారు.

అదనపు గ్రాంట్లకై విజ్ఞప్తి

పౌరులకు సౌకర్యాల్ని కల్గించే తన పనిని కొనసాగించడానికి కార్పొరేషనుకు తగు గ్రాంటుల్ని మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వ అధికారుల్ని కోరడానికి మేయర్ నాయకత్వంలో 5గురు సభ్యులతో కార్పొరేషన్ ప్రతినిధివర్గం పంపించబడాలని నిర్ణయించబడింది.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

హైదరాబాదు, మార్చి 30

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకోవడానికై 1957 ఏప్రిల్ 7వ తేదీ సా- 5-30 లకు హైదరాబాదు సుల్తాన్ బజార్‌లోగల ఇండియన్ మెడికల్ అసోషియేషన్ హాలులో బహిరంగసభ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ సభకు అధ్యక్షత వహిస్తారు-

ఆ సందర్భంలో మెడికల్ అసోషియేషన్ భవనానికి సమీపంలోగల ఆరోగ్యశాఖ డైరక్టరు కార్యాలయావరణలో పుష్పకరమైన ఆరోగ్య సంబంధమైన ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయబడుతుంది-

సూయజ్ కాలువ

కైరో, మార్చి 30

పన్ను చెల్లించి కాన్‌స్టాంటినోపిల్ ఒప్పందానికి కట్టుబడి ఉండే అన్ని నౌకలూ సూయజ్ కాలువ గుండా స్వేచ్ఛగా వెళ్ళగలవని రేడియో ప్రకటించినది.

బ్రిటిష్ మంత్రి సాలిస్బరి రాజీనామా

లండన్, మార్చి 30

ఆర్చిబిషప్ మకరియోస్‌ను విడుదల చేయడానికి నిర్ణయించినందుకు నిరసనగా బ్రిటిష్ మంత్రి లార్డ్ సాలిస్బరీ రాజీనామా యిచ్చారు. కామన్వెల్తు వ్యవహారాల మంత్రి లార్డు సాలిస్బరీ స్థానంలో హౌస్ ఆఫ్ లార్డ్సుకు నాయకుడుగా వ్యవహరిస్తారని ప్రకటించబడింది-

నగరంలో రౌడీల జట్లు

హైదరాబాద్, మార్చి 30

పట్టభగలు దొంగతనాలు, మోసగించడం, చిన్న ఈడు పిల్లల్ని పట్టుకొని వారిపైగల వస్తువుల అపహరించడం గుండాయిజం హైద్రాబాద్ నగరపు కొన్నిప్రాంతాలలో జరుగుతున్నది-

అజాదాబాద్ గుండాల మూకలు నగరంలో పనిచేస్తున్నవని ఇట్టివనుల వల్లనే జీవనాన్ని గడుపుతున్నవని విచారించగా తెలిసిన- చిన్నపిల్లలు దొంగలకు రక్షణ కల్పిస్తామని బలవంతంగా వారినుండి డబ్బు వసూలు చేసుకోవడం, సినిమా టిక్కెట్ల ఎక్కువ ధరలకు అమ్మడం అమెరికన్ కాటన్ అంగాంలో జూదమాడడం వీరు చేస్తున్న పనులు- తూర్పు సుల్తాన్ బజారులోని ఒకదేవాలయం ముందు ఒకరకపు కాగితం పనులుగట్టి అందుగల పాత్రసామగ్రిని వస్తువులను అపహరించారు. తూర్పు నారాయణగూడా, ఇసామియా బజార్, గౌలీగూడా, సుల్తాన్ బజార్లలో కేంద్రీకరించబడి తమ చర్యలు కొనసాగిస్తున్నాయి-

ఆర్చిబిషప్ మకరాయిస్ విడుదల

బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం

లండన్, మార్చి 29

సైప్రస్‌లోని గ్రీక్ ఫ్రాంచీసర్చ్ నాయకుడు సైప్రస్ విప్లవనాయకుడు నగు ఆర్చిబిషప్ మకరాయిస్‌ను విడుదల చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిశ్చయించినట్లు బ్రిటిష్ కాలనీల మంత్రి అలెన్ లెనాక్స్ బాయిడ్ నిన్న కామన్సుసభలో ప్రకటించాడు విడుదల అనంతరం మకరాయిస్ సైప్రస్‌కతన్వ ప్రపంచంలో మరెక్కడికైనా వెళ్ళవచ్చునట.

సైప్రస్‌లో అత్యవసర పరిస్థితి మాత్రం అలాగే నిర్వహింపబడ గలదట.

సైప్రస్‌విప్లవదండన యోధ నాయకుడు జనరల్ గ్రివాస్‌ను క్షేమంగా సైప్రస్‌విడిచివెళ్ళనీయడానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరిస్తున్నట్లు కూడా బాయిడ్ ప్రకటించాడు.

ఆర్చిబిషప్ మకరాయిస్ బలవంతాన సిక్లెస్ దీవులకు ద్వీపాంతర వాసం పంపబడినట్లు పాఠకులు లెరిగినదే.

టౌన్ ప్లానింగ్ డైరెక్టరేట్

ప్రభుత్వ ఉత్తర్వులు

హైదరాబాద్, మార్చి 30

టౌన్ ప్లానింగ్ విషయంలో సమన్వయబద్ధమయిన ఒక పద్ధతిలనాన్యవస్థను విస్తృత దేశదృష్టితో ప్రభుత్వము ఈక్రింది ఉత్తర్వులు జారీ చేసింది.

పరిపాలన వ్యవహారాలకు యీ శాఖకు టౌన్ ప్లానింగ్ డైరెక్టరే అధిపతిగా ఉంటాడు శాఖలోనిదైనందిన వ్యవహారాలు అన్నీ ఆయన ఆజ్ఞానుసారీ జూనియర్ మంత్రిత్వంలోనే జరుగుతూ ఉంటవి-

చీఫ్ టౌన్ ప్లానర్ ఇకమీద 'ఆంధ్రప్రదేశ్ అడిషనల్ డైరెక్టరు ఆఫ్ టౌన్‌ప్లానింగ్, చీఫ్ టౌన్ ప్లానర్' అని వ్యవహరింపబడుతాడు. ఆయన విధులు స్థూలంగా ఇవి:-

1 రాష్ట్రం మొత్తంలో అన్ని కట్టడాలకు సంబంధించిన ప్లానులు, శ్రాంతీయ ప్లానులు, సాధారణ ప్లానులు, మాస్టర్ ప్లానులు తయారు చేయుట.

2 రాష్ట్రం మొత్తంలో పెద్దస్థాయి నిర్మాణ పథకాలు, పరిశ్రమలస్థాపన పథకాలు, సహాయమునిసిపల్ పబ్లిక్ భవనాల రూపురేఖలు నిర్ణయించుట.

3. టౌన్ హాళ్లు, మోడల్ పాఠశాలా భవనాలు, విశ్రాంతిభవనాలు ఇతర మునిసిపల్ భవనాల నిర్మాణ వ్యవహారాలపై సలహాయిచ్చుట.

4. మాస్టరు ప్లానుల తయారీలో మునిసిపాలిటీలు ఇతర స్థానికసంస్థలతోనూ వివిధ శాఖాధిపతులతోనూ సంప్రతించుట.

చెరకు పరిశ్రమాభివృద్ధి కృషి

న్యూఢిల్లీ, మార్చి 30

చెరకుపంట అభివృద్ధికి భారతీయ కేంద్ర చెరకు సంఘం అనేకపథకాలను రూపొందించింది. ఈ సంఘం పనులకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జి-సి పూరి అధ్యక్షత వహించారు-

అఖిల భారత చెరకుపంట పోటీ పరీక్షలలో తెగుళ్ళ నివారణ, చెరకు గానుగల పరిశీలన, బెల్లం, పటికి బెల్లం తయారీకి సంబంధించిన కరపత్రాల ప్రచురణ కొనసాగిన పథకాలు రూపొందాయి వాటిలో వున్నాయి.

బెల్లం ఉత్పత్తికి బెల్లాన్ని నిలవ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగు శ్రద్ధ వహించడంలేదని శ్రీ పూరి పేర్కొన్నారు. బెల్లం అభివృద్ధి, బెల్లం నిలవ చేయడానికి ఎక్కువ ప్రాముఖ్యమీయాలన్నారు.



పర్వుళ్ళ నం॥ ఫాల్గుణ బ॥ ౫ మ. 2-47 ఉ॥ భా॥ వ॥ 1-53 రా॥ వ॥ 2-48 మొ॥ 4-31 వరకు.

మాస్యతిథి-

శాలివాహనశకం: తేది (10-1-1879)

ఏప్రిల్ 1 హేళంబి నం॥ చైత శు॥ పాడ్యమి సోమవారం సా॥ 4 6 రేవ॥ వ॥ 3-45 శ్వేతవరాహకల్పాది వర్ష్యంలేదు. చంద్రోదయం, శాంత్ర వత్సరాది, నింబకుసుమ భక్షణం నవరాత్రారంభం తిథి పాడ్యమి. శాలివాహనశకం తేది. (11-1-1879)

ఏప్రిల్ 2 శు॥ విదియ సా॥ 4-59 అశ్వి- సా- 5 14 వ॥ వ॥ 12-59 మొ॥ 2-41 వరకు. పుష్య రా॥ వ॥ 3-16 మొ॥ 4-56 వరకు. 1 రంజాన్- శాలివాహనశకం తేది. (12-1-1879)

గ్రామదానం-సమాజం

(13)

గ్రామదానం జరిగిన గ్రామములో ఒక్కొక్క తల్లికి 350 మంది బిడ్డలు గదా? ఇక వేరే అనాథాశ్రమాల అవసరము లేదు! సమాజంలో అందరినీ దయతో చూడవలెన నేపాఠం పిల్లలు చిన్నతనంనుంచీ నేర్చుకుంటారు.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 మార్చి 31

ఆదివారము

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ

మొన్న క్రొత్త ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశమునందు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ తిరిగి నాయకులుగా మొన్నుకోబడినారు. ఇది సమస్త భారత ప్రజలకు అత్యంత సంతోషకరమయిన సంగతి. ఈ మొన్నికలో మొటువంటి ఆశ్చర్యములేదు. ఎందుకనగా యీ మొన్నిక తప్పక జరిగితీరునని సకల భారతము సంపూర్ణముగా విశ్వసించియుండెను. ఇంకను అనేక సంవత్సరాలవరకు శ్రీ నెహ్రూ నాయకత్వము భారతదేశానికి కావలసియున్నది. భారత ప్రజానీకముయొక్క అభిలాష కూడ యిదియే.

భారతజాతీయోద్యమానికి, స్వాతంత్ర్యోద్యమానికి శ్రీ నెహ్రూ నాయకత్వము వహించియుండిరి. 1920 సంవత్సరములో లాహోరు నగరమున జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలో సంపూర్ణ స్వరాజ్యమే భారత ప్రజల ఆశయమని మొట్టమొదటిసారి ఉద్ఘాటించి తీర్మానించుట జరిగినది. ఈ సమావేశానికి శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించి, యీ తీర్మాన ఆమోదమునకు కారణభూతులయిన సత్యమును కాంగ్రెస్ చరిత్ర వెల్లడిచేయుచున్నది. పూజ్య బాపూజి ఆడుగుజాడలలో భారత స్వాతంత్ర్యోద్యమానికి శ్రీ నెహ్రూ నాయకత్వమువహించి, 1947 సంవత్సరమున స్వరాజ్యము సాధించి, స్వతంత్ర భారతానికి మొట్టమొదటి ప్రధాన మంత్రియై, గడచిన పది సంవత్సరాలలో నవ భారత నిర్మాణమునకు నేతృత్వం వహించుచున్నారు. నవ భారత నిర్మాణ కార్యక్రమము శ్రీ నెహ్రూ నేతృత్వమునే పూర్తి కావలసియున్నది.

మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందు శ్రీ నెహ్రూ కాంగ్రెస్ సంస్థలో మూడు ముఖ్య విషయాలను గూర్చి ప్రత్యేక శ్రద్ధను వహించుచుండెడివారు. భారతజాతీయ కాంగ్రెస్‌కు ఒక విదేశాంగ శాఖను నెలకొల్పి, కాంగ్రెసు సమావేశాలలో ఆమోదింపబడిన విదేశాంగ విధానమును గూర్చిన తీర్మానాలను రచించి, ప్రతిపాదించి, బలపరచి ఆమోదింప జేయుటలో శ్రీ నెహ్రూ ప్రధానపాత్రను నిర్వహించి యుండిరి. భారత జాతీయ కాంగ్రెసులో సోషలిస్టుపక్షమునుస్థాపించి, సామ్యవాద అభిప్రాయాలను ప్రచారము గావించినవారు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ గారు నూటికి నూరుపాళ్ళు సామ్యవాది. క్రమ క్రమముగా శ్రీ నెహ్రూ సామ్యవాద అభిప్రాయాలు - కాంగ్రెసులో వ్యాప్తిచెంది, దేశములోని అధికసంఖ్యాకుల ఆమోదము పొంది, కాంగ్రెసు సంస్థ యొక్క ఆదర్శము సామ్యవాద సమాజ స్థాపనయని ఆవడిలో తీర్మానించుట జరిగినది. మన దేశానికి స్వాతంత్ర్యము రాకపూర్వమే శ్రీ నెహ్రూ భారతదేశము యొక్క అభివృద్ధి ప్రణాళికలను గూర్చి ప్రత్యేక శ్రద్ధను వహించుచుండిరి. ఇప్పటికి యించుమించుగా యిరువది రెండు సంవత్సరాల క్రింద భారత జాతీయ కాంగ్రెసు యేర్పాటు చేసిన ప్లానింగ్ కమిషన్ శ్రీ జవహర్‌లాల్ అధ్యక్షులుగా నుండి దేశ అభివృద్ధి ప్రణాళికలనుగూర్చి చక్కగా పరిశీలించి, స్పష్టమయిన నిర్ణయాలు గావింపజేసి యుండిరి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, చిరకాలము నుండి యీ మూడు ముఖ్య విషయాలను శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన కృషికి, కనిన కలలకు వాస్తవ స్వరూపము నిచ్చు అవకాశము ఆయనకు లభించుటలో ప్రకృతి యొక్క బలము మరియు భగవంతుని ఉద్దేశము స్పష్టముగా కనుపించుచున్నవి. అందు చేత యీ నవ భారత నిర్మాణ మహోద్యమము పైనపేర్కొనిన మూడు ముఖ్య విషయాలకు అనుగుణముగా, సంపూర్ణముగా శ్రీ జవహర్ లాల్ నేతృత్వమున జరుగవలసియున్నది.

ప్రపంచచరిత్రలోనవభారత నిర్మాణ కృషి విశిష్టమయినది. నాలుగు రోజుల క్రింద పార్లమెంటు సభ్యుల సమావేశమున ప్రసంగించుచు, ఇంగ్లండు కార్మికనాయకుడు శ్రీ బెవాన్ యీ విశిష్టతనుగూర్చి ప్రస్తావించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంక్రింద దేశ అభివృద్ధి ప్రణాళికలను అమలు జరుపుటలో ప్రపంచ చరిత్రయందు భారతదేశము అద్వితీయమైన దనిఉద్ఘాటించియుండిరి. వైశాల్యం మరియు జనాభాదృష్ట్యా ప్రపంచములో అన్నిటికన్న పెద్దదైన భారత ప్రజా స్వామికము వయసులో చాలచిన్నది. ఈ చిన్న వయసులో జరిగిన అభివృద్ధి, అభ్యుదయాలు సకల ప్రపంచము యొక్క ప్రశంసలు పొందుట శ్రీ నెహ్రూ నాయకత్వము యొక్క ప్రత్యేకత.

మన దేశములో పార్లమెంటరీ ప్రభుత్వ విధానము సువ్యవస్థితమయి, తత్సంబంధమయిన సాంప్రదాయాలు సుస్థిరము కావలసియున్నవి. క్రొత్త నాయకత్వము ముందుకు వచ్చి కావలసిన శిక్షణను పొందవలసియున్నది. మతము, వర్ణము, వర్గము, ప్రాంతము అను దురభిమానాలు తొలగిపోయి, భారత జాతీయత మరియు సమయిక్యత సుదృఢము కావలసియున్నది. ఈ సారి యెన్నికలలో యీ దురభిమానాలవలన కాంగ్రెసునంస్థకు జరిగిన హాని మన ఎదుటనున్నది. ఈ దురభిమానాలు తొలగిపోయి, సమయిక్య జాతీయ దృక్పథములో, భారతదేశ సర్వతోముఖ అభివృద్ధి శ్రీ జవహర్ లాల్ [illegible] జరగవలసియున్నది. ఇందుకొరకు శ్రీ నెహ్రూ నాయకత్వము అనేక సంవత్సరాలు దేశానికి అవసరమయి యున్నది. పరమేశ్వరుడు శ్రీ జవహర్ లాల్ నెహ్రూగారికి దీర్ఘాయురారోగ్యముల ప్రసాదించ గలడని ప్రార్థించుచున్నాము.

బ్రిటిష్ నూక్లియర్ ప్రయోగాలు

సిలోన్ ఆక్షేపణ

కొలంబో, మార్చి 29

పసిఫిక్ ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వం నూక్లియర్ ప్రయోగాలు కావించేటట్లయితే ప్రపంచమంతటి నుండీ తెలుపబడుతున్న ఆక్షేపణలతోపాటు సిలోన్ ప్రభుత్వయూ ఆక్షేపణ తెలుపగలదని సిలోన్ ప్రధాని సోల్మన్ బండారు నాయకే నిన్న ప్రకటించారు.

ఇందుకోసం, ఆసియా-ఆఫ్రికా రాజ్యాల సమావేశం ఏర్పాటుచేయరాదా అన్న సూచన కాయనవ్యవధి లేదని అభిప్రాయపడ్డారు.

గాజు పరిశ్రమ ఉత్పత్తుల్లో 65 వంతుల అభివృద్ధి

ఎగుమతివ్యాపారాన్ని పెంపొందించాలని భారీ పరిశ్రమల మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 30

గాజు ఉత్పత్తిని పెంపొందించి, గాజు వస్తువుల నాణ్యాన్ని అభివృద్ధి చేయడానికి గాజు పారిశ్రామిక దార్లు ప్రభుత్వంతో సహకరించాలని కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా అఖిల భారత గాజు ఉత్పత్తిదారులసమాఖ్య సమావేశంలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు-

భారీ పరిశ్రమల మంత్రి తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు:

గడచిన ఆరు సంవత్సరాలలోను గాజు, గాజు వస్తువుల ఉత్పత్తి నూటికి 65 వంతులు పెరిగింది. 1950 లో 87,270 టన్నులు ఉత్పత్తి కాగా 1956 లో 1,43,585 టన్నులు ఉత్పత్తి అయింది. గాజు పలకలు, విద్యుచ్ఛక్తి దీపాలకు వనికివచ్చేగాజు కొమనులు, మొదలైనవి ఉత్పత్తి అయినాయి-

గాజు పరిశ్రమ ఉత్పాదకశక్తి ప్రస్తుతం 3,40,000 టన్నులు. ద్వితీయ ప్రణాళికా కాలంలో గాజు వస్తువుల ఉత్పత్తి అవసరాలకు యీ మొత్తంసరిపోతుంది- పదిహేనుక్రొత్త ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి ప్రస్తుతంవున్న ఆరు ఫ్యాక్టరీలను అభివృద్ధి చేయడానికి ఉత్పాదకశక్తిని సాలుకు 44 [illegible] టన్నులు పుంజేటట్లు చేయడానికి పథకాలను ప్రభుత్వంవు జారు చేసింది- భారత దేశంలో గాజు వస్తువుల నాణ్యం యితర అభ్యుదయ దేశాలన్నిగాజు వస్తువుల నాణ్యంతో సమానంగాలేదు- అనేక ఫ్యాక్టరీలు ఒకేరకం వస్తువులను తయారుచేయడం నాణ్యాన్ని మాత్రం పెంపొందింపక పోవడం జరుగుతున్నది- గాజు వస్తువుల నాణ్యాన్ని పెంపొందించడానికి భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని ద్వితీయప్రణాళికా కాలంలో అమలు జరపగలదు- ఈ మంత్రిత్వశాఖ నియమించిన ఒక ప్రత్యేక సంఘం యీ పరిశ్రమ పర్యవసాన వ్యవహారాలను పరిశీలించి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి కొన్ని సిఫారసులు చేసింది-

కలుగుచు విదేశ ప్రవీణులు, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన ఒక ఉద్యోగి గాజుపరిశ్రమకు సంబంధించిన సాంకేతిక పరిశీలనలు జరిపారు- ఈ జిల్లు ఉత్తరవైగాజు ఫ్యాక్టరీలను పైగా దర్శించి ఒక నివేదికను తయారు చేసింది-

గాజు పారిశ్రామిక దార్లు సమష్టి ఉత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించి, పెద్ద ఫ్యాక్టరీలు, చిన్న ఫ్యాక్టరీలు ఒకరికొకరు సహకరించుకుంటూ ఉత్పత్తిని కొనసాగించాలి- సాధారణంగా ఒక గాజు ఫ్యాక్టరీ నెలకు 200 టన్నులను ఉత్పత్తి చేయగలదు- భారత దేశంలోని భారీగాజు ఫ్యాక్టరీ నెలకు 1800 టన్నులను అతి చిన్న ఫ్యాక్టరీ 12 టన్నులను ఉత్పత్తిచేస్తున్నది- దక్షిణ భారత దేశంలోని కొన్ని గాజు ఫ్యాక్టరీలు ఉత్పత్తులను కొన్ని వస్తువులకే పరిమితం చేశాయి- ఈ పద్ధతి యితర ఫ్యాక్టరీలకు కూడ విస్తరించ గలదని ఆశిస్తున్నాను-

గాజువస్తువుల ఎగుమతివ్యాపారాన్ని పెంపొందించాలి-గాజు, గాజువస్తువుల దిగుమతులు 1947-48 లోని 3కోట్ల 65 లక్షలనుంచి 1955-56 లో ఒక కోటి 63 లక్షల రూ- లకు దిగిపోయాయి- గత సంవత్సరం భారత దేశం 28 లక్షల రూ- ల విలువగల గాజు వస్తువులను ఎగుమతి చేసింది- రసాయనిక వస్తువులకు ఎగుమతుల పెంపుదల సంఘం నెలకొల్పబడింది- గాజు. గాజు వస్తువుల ఎగుమతికి ఈ సంఘం సహాయ పడగలదు-

తలక్రిందులుగా సమన్వయ పరిశీలన

కాశ్మీర్ విషయమై కొన్ని విదేశాల వైఖరిపై కృష్ణమేనన్

న్యూఢిల్లీ, మార్చి 29

కొన్ని విదేశాలు కాశ్మీర్ సమస్యను తలక్రిందులుగా చూడటంవలన భారత ప్రజలు తాలా అన్యాయాన్ని పొందారనీ, కాలు నష్టపడినారనీ కేంద్ర మంత్రి శ్రీ వి-కృష్ణమేనన్ యిక్కడ తన గౌరవార్థం జరిగిన ఒక సమావేశంలో పలంగిస్తూ అన్నారు.

విదేశీ రాయబారులు, కేంద్ర మంత్రులు ఆ సమావేశంలో పాల్గొన్న వారిలో కలరు.

భారత ప్రభుత్వ వైఖరిని తమ దేశాలు అవగాహన చేసుకొనేటట్లు చేయాలని శ్రీ మీనన్ విదేశీ రాయబారుల్ని కోరారు. భారత దేశ కాశ్మీర్ విధానం యితర సమస్యలపై ఇండియా వైఖరిలానే ఉన్నదని తెలియజేశారు.

బాలుని దుర్మరణము

హైదరాబాద్, మార్చి 30

గోలకొండఖిల్లా షేక్‌పేటకుపోవు దారిలో బంజారి దర్వాజ లోపలివాడి నుంచి శంకరు అను 13 సం॥ రముల బాలుడు మేకలను మేపుటకై అడవికి పోయి యుండెను. అచ్చటికి ఈశ్వరు అను ఒక హంతకుడు మేకలను తప్పకొంచుటకైపోయి మేకలను మేపుతుండిన శంకరును కాళ్ళు చేతులు మరియు ఒక బండకట్టి జారిలోపడవేసెను. ఈ వార్త వారి బంధువులకు తెలియగా అచ్చటికిపోయి జారి నుంచి శవమును తీసిరి. పోలీసులు ఆచూకీతీసి నిందితుడైన ఈశ్వరునుపట్టుకొనిరి. అతడు చేసిన నేరమును ఒప్పుకొనెను. పంచనామానంతరం శవమునకు అంత్యక్రియలు జరిగినవి.

రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ

నిర్వహణనుగూర్చి అసెంబ్లీలో వివరాల వెల్లడి

హైదరాబాద్, మార్చి 30

ఆంధ్రప్రదేశ్ శాసన సభలో నిన్న రాష్ట్రసాంఘికసంక్షేమశాఖకు సంబంధించిన కొన్ని వివరాలు తెలుపబడినవి. సోషల్ వెల్‌ఫేర్ డైరెక్టరేట్ హెడ్‌క్వార్టర్సు హైదరాబాద్‌లోను, గుంటూరులో ప్రాంతిఆఫీసు ఉన్నది. హెడ్‌క్వార్టర్సులో మూడు విభాగాలున్నాయి. అవి స్కూలరుషిప్‌బోర్డు, వెనుకబడిన తరగతులు పూర్వ శిక్షణ జాతులు, హరిజనులు మరియు పిల్లల రక్షణ వ్యవహారాలు చూచేవి. గుంటూరులోగల ప్రాంతి కెడబెడ్ ఉద్యోగి నూకర్ విజన్‌లో నిర్వహింపబడుచున్నది. ఈ శాఖ పక్షిశుశాఖ ముఖ్యంగా కుటుంబ సంక్షేమం, నగరాల సేవలందు పని చేస్తుంది. మూడునుండి ఏడు సంవత్సరాలలోపు పిల్లలకై ప్రీ బేసిక్ తరగతులు నడుపబడుచున్నవి.

కామన్వెల్తునుండి వైదొలగదలచడం గొప్ప పొరబాటు

అందులో మార్పులు వస్తున్న ఈతరుణాన్ని ఇండియా విడనాడుకోరాదని బెవాన్

న్యూఢిల్లీ, మార్చి 29

అనలు మొత్తం కామన్వెల్తులోనే పూర్తిగా మార్పువస్తున్న తరుణంలో ఇండియా కామన్వెల్తునుండి వైదొలిగితే అది గొప్ప పొరబాటు కాగలదని బ్రిటిష్ కార్మిక సంస్థ నాయకుడు అనూరిన్ బెవాన్ అభిప్రాయం వెల్లడించాడు.

పార్లమెంటు సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ బెవాన్ కామన్వెల్తులో ఇండియా ఉన్నందువల్ల ఏమాత్రం విలువలేదన్న తేల్చుకొనేముందు మరోసారి గట్టిగా ఆలోచించుకోవలసిందని విజ్ఞప్తి చేశాడు.

కామన్వెల్తు యీ నాడు కొత్త రాజ్యాల కొత్తపర్దంగా తయారవుతున్నది- దాన్ని సక్రమ పథంలో నడిపించేందుకు ఇండియా తన ప్రభావాన్ని వినియోగించడానికై కామన్వెల్తులో ఉండవలసిన తరుణమిదే నని బెవాన్ అన్నాడు.

బెవాన్ ప్రసంగించిన సభకు (ప్రధాని నెహ్రూ) అధ్యక్షత వహించారు.

ఆంధ్రయూనివర్సిటీ బడ్జెట్‌లో 14.5 లక్షల లోటు

రిజర్వు నిధిమండి తీసుకొని భర్తీ చేయడానికి తలంపు

హైదరాబాద్, మార్చి 29

ఆంధ్ర విశ్వవిద్యాలయం బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ వద్దు క్రింద రు- 1445655 లు లోటు తేలుతున్నది.

1956-57 రివైస్డ్ అంచనాల ప్రకారం లోటు 12 49 లక్షలుండి. కాని అసలు బడ్జెట్టులో యీ లోటు 11.22 లక్షలుగా నే అంచనా వేయబడింది

ఆ వా యం రు- 4159697 లు, ఖర్చు రు. 5516280 లు అని చూపబడింది.

రిజర్వు నిధిమండి డబ్బు తీసుకొని బడ్జెటు లోటును భర్తీ చేయడానికి తలపెట్టబడింది.

రైల్వే సర్వీస్ కమిషన్-మద్రాసు

ఎంప్లాయ్‌మెంట్ నోటీసు నెం. 2/57/[illegible]

సెంట్రల్ రైల్వేకు చెందిన సికింద్రాబాద్ డివిజన్ కొరకు ఈ క్రింద పదవులకు గాను దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. వర్గము: ఉపాధ్యాయుడు, పురుషుడు (చరిత్ర) స్కేలు: రు. 100-250: నార్తు లాలగూడలో బాలుల రైల్వే హైస్కూలు యందు మాధ్యమిక తరగతులలో బోధించుటకు ఒక పదవి నిమ్న జాతులకుచెందిన అభ్యర్థికొరకు కేటాయించబడినది. వయస్సు:- 1957 సం॥ ఏప్రియల్ 1 వ తేది నాటికి 20 మరియు 40 సంవత్సరముల మధ్య ఉండవలెను. యోగ్యతలు:- (అ) చరిత్రలో పట్టభద్రుడై యుండవలెను. మరియు (బి) బి.టి/బి.యి.డి. లేక సమానమైన యోగ్యత. తెలుగు, ఇంగ్లీషు భాషలలో బోధించుటకు సామర్థ్యము కలిగి ఉండవలెను. మరియు డిగ్రీ పరీక్షకొరకు తెలుగు రెండవ భాషగా చదివియుండవలెను. ఫిజికల్ సైన్సులోగాని, లైబ్రరీ సైన్సులో గాని ప్రవీణత ఉన్నవారికి ప్రాముఖ్యం.

